# WOMEN EMPOWERMENT CELL
# &
# INCLUSIVE CENTRE

- **Awareness Program on 19.11.2024**

The Women Empowerment Cell and the Inclusive Center in association with the Dept. of Social Work and NSS Unit - I organized an awareness session on **"ABHAYA"**, the new security system developed by the Department of Police, Andhra Pradesh which facilitates anonymous reporting of crimes. **Sri M. V. Subhash, Circle Inspector of Police and Sri A. Mani Kumar, Sub-Inspector of Police, Ganapavaram** was invited as resource persons for the session. They detailed students about the unique features of ABHAYA in particular and harmful effects of ragging, substance use, usage of social media, excessive screen time, cyber financial crimes etc. in general. **Dr. P. Nirmala Kumari**, honorable principal of the college addressed the students and suggested them to adopt a healthy lifestyle. Other police personnel, teaching and non-teaching staff of the college and 125 students attended the session.

**Resource persons and the principal addressing the students**












## Felicitation to the Resource Persons




## News Clips



ఆంధ్రప్రభ

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభయపై అవగాహన కల్పిస్తున్న సిఐ

**విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సిఐ**

గణపవరం, నవంబరు 19 (ఆంధ్రప్రభ):

విద్యార్థులు విద్యార్థి దశలోనే చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తులో ఎదుర్కోవాల్సిన దుష్పరిణామాలు తప్పవని నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.వి సుభాష్ మంగళవారం అన్నారు. మహిళా రక్షణ వ్యవస్థ 'అభయ'పై అవగాహనా సదస్సును గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల సోషల్ వర్క్ శాఖ ఇంక్లూసివ్ సెంటర్, మహిళా సాధికారిత విభాగం, మరియు జాతీయ సేవా పథకం యూనిట్ -1 సంయుక్తంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ మహిళా రక్షణ కోసం అభివృద్ధి చేసిన వ్యవస్థ "అభయ" పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మాట్లాడుతూ ఎటువంటి నేరాన్నైనా గమనించినప్పుడు ధైర్యంగా పోలీసులకు సమాచారాన్ని అందించాలనీ, అభయ ద్వారా వివరాలు తెలియపర్చకుండా అజ్ఞాతం గా రిపోర్ట్ చేయవచ్చని, విద్యార్థులు ఆక్టివ్ రోల్ తీసుకుంటే అభయ వంటి వ్యవస్థలు విజయవంతంగా పనిచేస్తాయని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గణపురం ఎస్ ఐ ఎ మణికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి మధురాజు, డాక్టర్ కె. స్వరూప రాణి,అధ్యాపకులు డాక్టర్ టి. అక్కిరాజు, డాక్టర్ జి. వెంకట రావు, డాక్టర్ జి వి శారదా దేవి, డాక్టర్ జి. వెంకటరమణ, పి. భాస్కర్ రావు, రాణి దుర్గ, రమేష్ కుమార్, బాలామణికంఠ, 120 మంది విద్యార్థులు, మరియు కళాశాల సిబ్బంది, ఏ ఎస్ ఐ

20/11/2024 | West Godavari | Page : 2
Source : https://epaper.prabhanews.com



విశాలాంధ్ర

**అభయపై అవగాహన**

**విశాలాంధ్ర - గణపవరం:** విద్యార్థులు విద్యార్థి దశలోనే చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తులో దుష్పరిణామాలు ఎదుర్కోక తప్పవని నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.వి సుభాష్ మంగళవారం అన్నారు. మహిళా రక్షణ వ్యవస్థ "అభయ" పై అవగాహనా సదస్సును గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల సోషల్ వర్క్ శాఖ ఇంక్లూసివ్ సెంటర్, మహిళా సాధికారిత విభాగం, మరియు జాతీయ సేవా పథకం యూనిట్ -1 సంయుక్తంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ మహిళా రక్షణ కోసం అభివృద్ధి చేసిన వ్యవస్థ "అభయ" పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మాట్లాడుతూ ఎటువంటి నేరాన్నైనా గమనించినప్పుడు ధైర్యంగా పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో గణపురం ఎస్ఐ ఎ. మణికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. మధురాజు, డాక్టర్ కె. స్వరూప రాణి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 20/11/2024, Edition: 100(West Godavari), Page: 4
Source : https://epaper.visalaandhra.com/

# అభయపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్‌లో ఎదుర్కోవలసిన పరిణామాల గురించి నిడమర్రు సిఐ ఎంవి.సుభాష్, గణపవరం ఎస్ఐ ఎం.మణికుమార్ వివరించారు. గణపవరం డిగ్రీ కాలేజీ విద్యార్థులకు మంగళవారం మహిళా రక్షణ వ్యవస్థ అభయపై వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి మాట్లాడుతూ సమాజంలో జరిగే ఎటువంటి నేరాలైనా గమనించినప్పుడు ధైర్యంగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. లేదా అభయ ద్వారా వివరాలు తెలియపరచకుండా అజ్ఞాతంగా సమాచారం ఇవ్వవచ్చునని చెప్పారు. విద్యార్థులు ఆక్టీవ్ రోల్ తీసుకుంటే అభయ వంటి వ్యవస్థలు విజయవంతగా పనిచేస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, లెక్చరర్లు టి.అక్కిరాజు, జి.వెంకటరమణ, జి.వెంకట్రావు, వి.శారదా దేవి, పి.భాస్కరరావు, రాణి దుర్గా, రమేష్ కుమార్, బాలమణికంఠ, గణపవరం ఎఎస్ఐ వరలక్ష్మీ, సుధారాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి : సీఐ

గణపవరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత శిఖరాలు సాధించాలని నిడమర్రు సీఐ ఎంవీ సుభాష్ సూచించారు. గణపవరంలో చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన మహిళా రక్షణవ్యవస్థ, అభయపై విద్యార్థులకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా వివరాలు అడిగితే స్పందించవద్దన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ నిర్మలకుమారి మాట్లాడారు. గణపవరం ఎస్ఐ మణికుమార్, వైస్ ప్రిన్సిపాల్ మధురాజు, అధ్యాపకులు స్వరూపరాణి, శారదాదేవి, వెంకటరమణ, పాల్గొన్నారు.